తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి


www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం 27 మే 2026 | పేజీలు : 08

Follow :



# అక్రమాల జోరు... అదే మా తీరు

## శేరిలింగంపల్లిలో టౌన్ ప్లానింగ్ అధికారుల రివాజు

- గచ్చిబౌలిలో అక్రమ నిర్మాణాలు షరా మాములే..!?
- ఏసిబి దాడులనుసైతం బేఖాతరు చేస్తూ అండదండలు

**శేరిలింగంపల్లి, మే 26 (జనంసాక్షి) :**

*శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అస్సలు తీరు మార్చుకోవడం లేదు. ఇంకా చెప్పాలంటే తాామున్నంతవరకు గచ్చిబౌలి డివిజన్ తదితర ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలకు అన్నీ తామై తెర వెనుక పాత్రను పోషిస్తామని, కాదుకాదు సూత్రధారులుగా అండదండలు అందిస్తామన్నట్టుగా పరిస్థితులు గోచరిస్తుండడం ఆలోచించాల్సిన విషయం.*

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో గచ్చిబౌలి డివిజన్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాల వెనక ఇంతకు ముందునుండి పనిచేస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారి పాత్ర విషయంలో అనేక ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నుండే రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఓ అధికారి పదోన్నతిపై పట్టణ ప్రణాళిక విభాగానికి రాగా ఆయనను గచ్చిబౌలి డివిజన్ ప్రాంతానికి పట్టణ ప్రణాళిక విభాగం సూపర్వైజర్గా కేటాయించగా బాధ్యతలను స్వీకరించారు. సదరు నూతన అధికారి బాధ్యతలను స్వీకరించి గత కొంతకాలంగా విధులను నిర్వర్తిస్తున్న నేపథ్యంలో అధికారి మార్పుతో గచ్చిబౌలి డివిజన్ ప్రాంతంలో ఇకనైనా అక్రమాలు నిలిచి పోతాయనుకుంటే నెలరోజుల వ్యవధిలోనే తాను సైతం అదే ఆకులో చదువుకున్నానని సమాజానికి సందేశం ఇచ్చేలా వ్యవహారాలు చక్కబెడుతూ అక్రమ నిర్మాణాలను యదేచ్చగా పెంచి పోషిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ అధికారి మారినా శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అవినీతి వెనుక లక్షలాది రూపాయలను వెనుకేసుకుంటు న్నట్టు తెలుస్తోంది. గతం నుండి సర్కిల్ మొత్తానికి ఒక్కరే సూపర్వైజర్ గా పని చేసిన సమయంలో వచ్చిన ఆరోపణలను పరిగణలోకి తీసుకొని సదరు అధికారిని మిగిలిన ప్రాంతానికి పరిమితంచేస్తూ గచ్చిబౌలి డివిజన్ ప్రాంతానికిమాత్రం నూతన అధికారిని కేటాయించినా రోజుల వ్యవధిలోనే వివాదాస్పద భవనాలకు పూర్వవైభవం కనిపిస్తుండడం గమనార్హం.

### కొత్తగా వచ్చిన అధికారులు సైతం..

గచ్చిబౌలి డివిజన్ పరిధిలో టెలికాం నగర్, వినాయకనగర్, నల్లగండ్లహుడా, గోపన్ పల్లి, ఎన్టీఆర్ నగర్, కేశవ్ నగర్, గౌలిదొడ్డి, ఖాజా గూడా, నానక రామ్ గూడా ప్రాంతాలలో గత టౌన్ ప్లానింగ్ అధికారి పర్యవేక్షణలో అనేక అక్రమాలు జరిగి పదుల సంఖ్యలో భారీ అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొని రాగా ఈ మధ్యనే వచ్చివాలిన నూతన అధికారి కనీసం గత అధికారి తీరుతెన్నులను, అక్రమాలపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి వాటిని సరిదిద్దాల్సిందిపోయి పాత అధికారి షేరు అంటే తాను సవాషేరు అన్నట్టుగా అవినీతికి ఆద్యం పోస్తున్నారని, ఇందులో భాగంగానే గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఎక్కడా అక్రమ నిర్మాణాలు ఆగడం లేదని అపవాదు వినిపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది మార్చిలో ఏసిబి అధికారులు శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంపై ముప్పేట దాడులు నిర్వహించి పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల వ్యవహార శైలిపై ఆరా తీసినా, వివిధ భవనాల అనుమతులు, ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఆర్థిక లావాదేవీలు, కమిషనర్ నుండి క్రింది స్థాయి అధికారి వరకు ఎవరి స్థాయిలో వారు పట్టణ ప్రణాళిక విభాగం అర్జీలను అట్టిపెట్టుకున్న తీరు బయటకు పొక్కినా.. హైడ్రా అయితేనేం, ఇటు ఏసీబీ అధికారులైతేనేం ఒక్కసారిగా 'అంతా గప్చుప్ ఎక్కడ దొంగలు అక్కడనే' అన్న నానుడి పాటించారు. దీంతో శేరిలింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు మళ్లీ జోష్ పెరిగి అంతకు మించిన స్థాయిలో అన్నితామై అక్రమాలకు ఆజ్యం పోస్తున్నారు. పదుల సంఖ్యలో పూర్వ గచ్చిబౌలి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు భూతమిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిహెచ్ఎంసి పోయి సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (సిఎంసి) ఆవిష్కృతమైనా పట్టణ ప్రణాళిక అభివృద్ధి భాగం అవినీతి మాత్రం ఆగడం లేదు. అధికారుల తీరు మారడం లేదు. ఈ కథకు ముగింపు పలికే బాధ్యత కలిగిన ఉన్నతాధికారి కోసం శేరిలింగం పల్లి సర్కిల్ భగీరథ ప్రయత్నమే చేస్తుందనడంలో అతిశయోక్తి లేదు.



# శేరిలింగంపల్లిలో మరో మారు హైడ్రా

## ఈదులకుంట చెరువును కాపాడిన వైనం

- కబ్జా రాయుళ్ల పన్నాగాలకు అడ్డుకట్ట
- 6.05 ఎకరాల చెరువు 5.16 ఎకరాల ప్రభుత్వ భూమి
- మొత్తం 11.21 ఎకరాలు రక్షణ
- 1800 కోట్ల విలువైన భూములు కాపాడిన హైడ్రా




# జూన్ 3న కోహెడకు సీఎం రేవంత్

- వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు శంకుస్థాపన
- ఏర్పాట్లను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



# టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు దృఢ సంకల్పంతో పనిచేయాలి

## వికారాబాద్ జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డా. రవీందర్ యాదవ్



**బొంరాస్ పేట, మే 26 (జనం సాక్షి):** టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు దృఢ సంకల్పంతో వైద్య సిబ్బంది పనిచేయాలని వికారాబాద్ జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని ఏర్పుమళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు.అంతకుముందు గ్రామ సర్పంచ్ బందెయ్య వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ టీబీ లక్షణాలు కలిగిన వారికి తెమడతో కూడిన దగ్గు,జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం,ఆకలి మందగించడం,బరువు తగ్గడం,నీరసం,ఛాతిలో నొప్పి వంటి లక్షణాలు ఉంటాయన్నారు.ఇటువంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి మెరుగైన చికిత్స పొందాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిక్షాయ్ పోషణ యోజన కింద ప్రతి నెల రూ. 1,000 పోషణ భత్యం పూర్తి చికిత్స కాలం అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పల్లె దవాఖాన వైద్యాధికారి అక్షయ్,టిబి సూపర్వైజర్ రహత్, ఏఎన్ఎం పుష్పలత,ఆశా వర్కర్లు నర్సమ్మ,అనురాధ,సరోజ, కరుణవతి,లావణ్య,నర్సమ్మ,జగదాంబ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

- వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి
- ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్
- గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



**బొంరాస్ పేట, మే 26 (జనం సాక్షి):** కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కుబ్యా నాయక్ తండాలో రూ. 30 లక్షల వ్యయంతో మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలు,గిరిజన తండాలకు బీటీ రోడ్డు సౌకర్యం కొరకు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామపంచాయతీలను అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ సురేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, పంచాయతీ కార్యదర్శి హర్షద్,తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో నిరుపేదరాలికి 75 వేల సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**ఇబ్రహీంపట్నం , మే 26(జనం సాక్షి )** వైద్యం చేయించుకునే స్థితిలో లేని నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఆసరాగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహగౌడ్ అన్నారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన గోగిరెడ్డి ప్రేమలత అనే మహిళ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు.ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక సహకారంతో ₹75,000 రూపాయల సీఎం సహాయ నిధి మంజూరయింది. ఈ మేరకు మంజూరైన చెక్కును ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి మంగళవారం లబ్ధిదారురాలు గోగిరెడ్డి ప్రేమలతకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం సీఎం రిలీఫ్ ఫండ్ మరియు ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం, గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ ముదిరాజ్, కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కోరే బాబు, ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగల పరమేష్, సీనియర్ నాయకులు మాధగోని జంగయ్యగౌడ్, మార సురేష్, దాసరమోని అశోక్ ముదిరాజ్, ఆమంచ జగన్, దసరామోని రైనా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించలేదు

- ఇండ్లు లేని నిరుపేదలు 15 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు
- సుమారు 75 కుటుంబాలు జీవిస్తున్నాయి



**మోమిన్ పేట మే 26 (జనం సాక్షి)** మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించలేదని ఇల్లు లేని నిరుపేదలు ఇండ్లు నిర్మించుకొని గత ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా పెంటకుప్పలను తొలగించడంతో ఆ స్థలంలో 5 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన సాబీర్ టెంట్ హౌస్ వేసుకొని జీవిస్తున్నారని సుమారు 75 కుటుంబాలు 50 సంవత్సరాల నుండి జీవనం కొనసాగిస్తుంటే ఓరువలేక కొందరు నాయకులు వారిపై కక్ష సాధింపు చర్యల కు పాల్పడడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు పేర్కొన్నారు గ్రామ పరిధిలోని 149 సర్వే నెంబర్లు సుమారు 75 కుటుంబాలు జీవిస్తున్నాయని వారిని వీధి పాలు పడకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని వారు పేర్కొన్నారు తమకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తి లేదని దుర్గం చెరువు గ్రామస్తులు తెలిపారు.

# బక్రీద్ సందర్భంగా పారిశుధ్య చర్యలకు ది సిటిజన్స్ కౌన్సిల్ వినతి



**రాజేంద్రనగర్, మే26(జనంసాక్షి)** బక్రీద్ పండుగను పురస్కరించుకొని నార్సింగ్ సర్కిల్ నేక్నాంపూర్, మణికొండ, పరిధిలో పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణపై ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నార్సింగ్ సర్కిల్ డిసి కృష్ణమోహన్ రెడ్డి, హెచ్ఎం డబ్ల్యుఎస్ డీజీఎం లకు వినతి పత్రాలు అందజేశారు. సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు బి. ఉపేంద్రనాథ్ రెడ్డి సూచనల మేరకు ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ మహమ్మద్, ఖుర్షీద్, ఫయాజ్, అల్కాపూర్ నివాసితులు కలిసి అధికారులతో చర్చించారు. బక్రీద్ సందర్భంగా శానిటరీ బ్యాగుల పంపిణీ, అదనపు పారిశుధ్య సిబ్బంది ఏర్పాటు, ప్రత్యేక వాహనాల నియామకం, వ్యర్థాల సకాలంలో సేకరణ చేపట్టాలని వారు కోరారు. పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని ది సిటిజన్స్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది.

# ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ల ప్రారంభం




**ఇబ్రహీంపట్నం,మే 26(జనం సాక్షి )** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల ప్రభుత్వ తెలంగాణ పబ్లిక్ స్కూల్ , జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమైనట్లు హెడ్ ఆఫ్ ది స్కూల్ సిద్దగోని గిరిధర్ గౌడ్, ప్రిన్సిపాల్ జి. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో నాణ్యమైన బోధనతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులతో పాటు ఉపాధి అవకాశాలు ఉన్న రిటైల్ బిజినెస్ మేనేజ్‌మెంట్, మల్టీమీడియా వంటి వృత్తి విద్యా కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేయడంతో పాటు, విశాలమైన డైనింగ్ హాల్‌లో ఉదయం అల్పాహారం (టిఫిన్), మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి తరగతి గదిలో ఆధునిక డిజిటల్ ప్యానెల్స్ ద్వారా అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో బోధన అందిస్తున్నామని, విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ మరియు ఎంసెట్ ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితో పాటు అన్ని రకాల ఆటల కోర్టులు, ప్రత్యేక కోచ్‌లు అందుబాటులో ఉన్నారని తెలిపారు.

# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

## యాచారం వార్డు సభ్యులు మహమ్మద్ సాజీద్



యాచారం, మే 26(జనం సాక్షి ) భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలలో పూజనీయమైన స్థానం ఉన్న గోమాతను (ఆవును) దేశ జాతీయ జంతువుగా ప్రకటించాలని యాచారం వార్డు సభ్యులు మహమ్మద్ సాజీద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన యాచారంలో మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో కోట్ల మంది ప్రజలు ఆవును పవిత్రంగా భావిస్తారని, జీవవైవిధ్యంలోనూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోనూ ఆవు పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. మతాలకు అతీతంగా అందరూ గౌరవించే గోమాతకు జాతీయ హోదా కల్పించడం ద్వారా దేశ సంస్కృతికి మరింత గౌరవం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని తగిన నిర్ణయం ప్రకటించాలని మహమ్మద్ సాజీద్ కోరారు.

# అంతరించిపోతున్న వీధి నాటకాలకు జీవం పోస్తున్న గ్రామీణ కళాకారులు

- పూర్వ వైభవం కోసం ఆర్థిక సహాయం చేస్తూ ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు
- రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ





**బొంరాస్ పేట, మే 26 (జనం సాక్షి):** అంతరించిపోతున్న వీధి నాటకాలకు జీవం పోస్తూ గ్రామీణ కళాకారులు ఆదర్శంగా నిలుస్తున్నారు. పూర్వవైభవం కోసం రోజురోజుకు ఆదరణ తగ్గకుండా పెరగాలని ఉద్దేశంతో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు ఆర్థికంగా సహాయం చేస్తూ వారిని ఉత్తేజ పరుస్తున్నారు.నేటి సమాజంలో టీవీ, సినిమాలు, సిరియాల్ల పై మోజు పెరిగిన వీధి నాటకాలకు ఉండే క్రేజ్ మాత్రం తగ్గలేదని బొంరాస్ పేట మండలం బురాన్ పూర్ గ్రామానికి చెందిన యువకులు నిరూపించారు.గ్రామంలో రోజు విడిచి రోజు మూడు రాత్రులు కొనసాగిన వీధి నాటకం మంగళవారం తెల్లవారుజామున ముగిసింది. మగవారు ఆడవారి వేషధారణలో. కొందరు యువకులు ,పెద్దలు శిక్షణ తీసుకుని మరీ వివిధ పాత్రలు సన్నివేశాల్లో నటిస్తున్నారు. మగవారు ఆడవారి వేషధారణలో అందరినీ ఆకట్టుకునేలా నృత్యం చేసి అబ్బురపరిచారు. వీధి నాటకము ప్రదర్శించిన రోజు ఆ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటుంది. గ్రామస్తులే కాక చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు ఒకే దగ్గరకు చేరుకుని తెల్లవార్లు మెలుకువగా ఉండి నాటికను వీక్షిస్తున్నారు. పౌరాణిక నాటకాలలో భక్త సిరియాల,భక్త ప్రహల్లాద,శ్రీ వెంకటేశ్వర మహత్యం,చెన్నకేశవ స్వామి మహత్యం,ఆది చింతల ముని రంగస్వామి వీధి నాటకాలను మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రదర్శన నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన రాములు పంతులు, ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన చంద్రయ్య, రామయ్య పంతులు, తుంకిమెట్ల గ్రామానికి చెందిన శివకుమార్, బొంరాస్ పేట,మెట్లకుంట, రేగడిమైలారం,తదితర గ్రామాలలో నాటకోపాధ్యాయుల ఆధ్వర్యంలో కళాకారులు శిక్షణ తీసుకొని వీధి నాటకాలను ప్రదర్శించి ప్రజల ఆదరణ పొందుతున్నారు.

# బిజెపి “రైతు భరోసా బస్సు యాత్ర” బోగస్ మోసపు యాత్ర

- బిజెపి అంటే రైతుకు గోస, యువతకు మోసం.
- కాంగ్రెస్ డిసిసి కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్.



**తాండూరు మే 26 (జనంసాక్షి)** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో వికారాబాద్, సిద్దిపేట జిల్లాల్లో ముగిసిన “రైతు గోస.. రైతు భరోసా.. బస్సు యాత్ర”పై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ డిసిసి కార్యదర్శి కలాల్ చంద్రశేఖర్ గౌడ్ ఈ యాత్రను “రైతు బోగస్ మోసపు యాత్ర”గా అభివర్ణించారు. కుల్కచర్ల నుంచి ప్రారంభమైన బిజెపి యాత్ర ముగిసిన వెంటనే మీడియాతో మాట్లాడిన చంద్రశేఖర్ గౌడ్, రాంచందర్ రావుకు మూడు ప్రశ్నలు సంధించారు. రైతు సమస్యలపై 10 ఏళ్ల కేంద్ర పాలనలో తెలంగాణ రైతు పండించిన వరికి ఒక్క రూపాయి బోనస్ ఎందుకు ఇవ్వలేదని, ఎరువుల ధరను రూ.1200 దాటించి రైతు నడ్డి విరిచింది బిజెపి కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఒక్క సెంట్రల్ యూనివర్సిటీ కట్టలేదని, 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని నిలదీశారు.వ్యవసాయ చట్టాలు మరియు వైద్యం:3 నల్ల వ్యవసాయ చట్టాలతో 700 మంది రైతుల మరణానికి కారణమైందని, ఆయుష్మాన్ భారత్ బోర్డులు పెట్టి వికారాబాద్ ఆసుపత్రికి డాక్టర్లు ఇవ్వలేదని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వం 6 నెలల్లోనే 2 లక్షల మంది రైతులకు రుణమాఫీ, వరికి క్వింటాకు రూ.500 బోనస్, రైతు భరోసా కింద ఏడాదికి రూ.12 వేలు, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిందని గుర్తుచేశారు. నువ్వు ఢిల్లీలో కూర్చుని తెలంగాణకు ఒక్క రూపాయి ఇచ్చావా?” అని ప్రశ్నించారు.చిన్న వ్యాపారులపై జీఎస్.టి భారం: జీఎస్.టి పేరుతో లక్ష రూపాయల లావాదేవీలకే నోటీసులు పంపి చిన్న వ్యాపారులను రోడ్డున పడేశారని, కానీ లక్షల కోట్లు ఎగ్గొట్టి పారిపోయిన కార్పొరేట్లను ప్రశ్నించే దమ్ము లేదని విమర్శించారు. “కేంద్రం అదానీ, అంబానీ ప్రభుత్వం” అని ఆరోపించారు. బిజెపి అంటే రైతుకు గోస, యువతకు మోసం. ఇది బస్సు యాత్ర కాదు, బోగస్ యాత్ర. రాంచందర్ రావు, ఈ మూడు ప్రశ్నలకు దమ్ముంటే సమాధానం చెప్పు, లేకపోతే బస్సు దిగి ఇంటికి పో. వికారాబాద్ జిల్లాలో మీ పప్పులు ఉడకవు. రైతు పేరుతో మోసం చేస్తే రోడ్డు మీద నిలదీస్తాం” అని చంద్రశేఖర్ గౌడ్ హెచ్చరించారు.

# బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా వన్నవాడ రవీందర్ రెడ్డి నియామకం



**యాచారం,మే 26(జనం సాక్షి )** భారతీయ జనతా యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామనికి చెందిన గ్రామ ఉప సర్పంచ్ వన్నవాడ రవీందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర నాయకత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా పార్టీ బలోపేతానికి, యువతను ఒకతాటిపైకి తేవడానికి రవీందర్ రెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించి పార్టీ ఆయనకు ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్‌గా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌కు అందుబాటులో ఉంటున్న రవీందర్ రెడ్డి నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వన్నవాడ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతను అప్పగించిన బీజేపీ మరియు బీజేవైఎం రాష్ట్ర పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ, ఇతర సమస్యలపై నిరంతరం గళం విప్పుతామని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. రవీందర్ రెడ్డి నియామకం పట్ల పలువురు బీజేపీ ముఖ్య నాయకులు ఫోన్ ద్వారా మరియు ప్రత్యక్షంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# పురుషోత్తమ మాసం వేళ శివసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు



**అల్వాల్, మే26 (జనంసాక్షి):** అల్వాల్‌లోని సూర్యనగర్ శివసాయి దేవాలయం భక్తి శ్రద్ధలతో మురిసింది. శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం (సూర్యనగర్) ఆధ్వర్యంలో మంగళవారం ఇక్కడ పురుషోత్తమ మాస ప్రత్యేక కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మాస విశిష్టతను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. అనంతరం 33 మంది బ్రాహ్మణోత్తములకు సామూహికంగా ‘అధిక వాయన దానాల’ను అందజేసి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఘనంగా అన్నప్రసాద వితరణ పూజా కార్యక్రమాల అనంతరం, ఇందులో పాల్గొన్న మహిళలందరికీ వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తన నివాసంలో ఘనంగా భోజన వసతి కల్పించారు. ఆధ్యాత్మిక చింతనతో సాగిన ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు, స్థానిక ఆర్యవైశ్య ప్రముఖులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బక్రీద్ సందర్భంగా త్రాగునీటి సమస్యలపై అధికారులకు వినతి



**రాజేంద్రనగర్,మే26(జనంసాక్షి)** బక్రీద్ సందర్భంగా తాగునీటి సమస్యల పరిష్కారం కోసం ఎచ్ఎండబ్లుఎస్ఎస్బి డీజీఎం జోహర్ అలీ ని మాజీ మేయర్ బి. మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పాపయ్య యాదవ్, అధ్యక్షుడు మస్తాన్ అలీ, రహ్మాన్ షరీఫ్, నవాజ్ హుస్సేన్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు.ప్రత్యామ్నాయ రోజులలో నీటి సరఫరా, తక్కువ నీటి ఒత్తిడి, పాత పైపుల మార్పిడి వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని డీజీఎం హామీ ఇచ్చారు. రాబోయే బక్రీద్ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు తాగునీటి సరఫరా చేయాలని కూడా ప్రతినిధులు కోరారు.

# ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌ను కలిసిన చేన్నగోని రవీందర్ గౌడ్



**హయత్ నగర్, మే 26 (జనం సాక్షి)** హయత్ నగర్ డివిజన్ శివారు ప్రాంతమైన ముదిరాజ్ కాలనీలో అభివృద్ధి పనులపై టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ఆదేశాల మేరకు హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో ను మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డి శ్రీనివాస్ ముదిరాజ్, ఫహీం, ముదిరాజ్ కాలనీ ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్, కోశాధికారి సద్గుణ రావు, మల్లికార్జున్ గౌడ్, ప్రకాష్ ముదిరాజ్, రాహుల్, మనోజ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏల సమ్మెకు ప్రజా సంఘాల మద్దతు



**బొంరాస్ పేట, మే 26(జనం సాక్షి):** మండల కేంద్రంలో ఐకెపి వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది.మంగళవారం నిర్వహించిన సమ్మెకు ప్రజా సంఘాల నాయకులు మాసని వెంకటయ్య, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తిరుపతయ్య సంఘీభావం తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సీతక్క నిండు అసెంబ్లీ సాక్షిగా వివోఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని చెప్పి, ప్రస్తుతం శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సీతక్క ఎందుకు వివోఏల సమస్యలు పట్టించుకోవడంలేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వివోఏలను చర్చలకు పిలిచి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వివోఏలు సూర్య నాయక్, వెంకటయ్య, తుల్జానాయక్,సురేందర్‌రెడ్డి,చరిత,చంద్రకళ,మహాలక్ష్మి,దేవమ్మ,రూప,శైలజ,లత,మల్కప్ప,తాం–సింగ్,రాములు,వెంకటయ్య,లాలప్ప,కృష్ణ,నరేష్,నాగభూషణం,హనుమంతు,బసప్ప, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం లభించే వరకూ సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమ్మె



**అల్వాల్, మే 26(జనంసాక్షి):** సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మెను కొనసాగించనున్నట్లు సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సంఘం నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం అల్వాల్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. సెంట్రింగ్ ధరల విషయమై సోమవారం బంజారాహిల్స్ రోడ్ నంబర్–12లో బిల్డర్స్ అసోసియేషన్‌తో చర్చలు జరిపినట్లు వెల్లడించారు. తాము ప్రతిపాదించిన రేట్లు ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా, ఆచరణ సాధ్యంగానే ఉన్నాయని బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అంగీకరించినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ల డిమాండ్లపై ఈ నెల 27న లేబర్ కమిషనర్‌తో చర్చలు జరిపి, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని బిల్డర్స్ అసోసియేషన్ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. అయితే, లేబర్ కమిషనర్ నుంచి అధికారికంగా సానుకూల నిర్ణయం వచ్చేంత వరకు సమ్మె విరమించేది లేదని తేల్చిచెప్పారు. సమ్మెను విజయవంతం చేసేందుకు అన్ని ప్రాంతాల సెంట్రింగ్ కాంట్రాక్టర్లు ఐక్యంగా కదలాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ నిరసనలో అసోసియేషన్ సభ్యులు, పెద్ద సంఖ్యలో కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ఉప్పల్ మున్సిపల్ స్టేడియం అభివృద్ధికి భారీ నిధులు

- రూ.80 లక్షలకు పైగా మంజూరు
- పరమేశ్వర్ రెడ్డి చొరవతో ప్రారంభమైన అభివృద్ధి పనులు
- యువత, క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి



**ఉప్పల్, మే 26 (జనం సాక్షి):** ఉప్పల్ నియోజకవర్గంలో క్రీడా అభివృద్ధికి కీలక అడుగు పడింది. ఎన్నో రోజులుగా వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉప్పల్ మున్సిపల్ ఇండోర్ మరియు అవుట్‌డోర్ స్టేడియంల అభివృద్ధి కోసం రూ.80 లక్షలకు పైగా నిధులు మంజూరు కావడంతో స్థానిక యువత, క్రీడాకారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభమైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అర్షద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ స్టేడియంలలో ఉన్న సమస్యలను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. స్టేడియంలలో సరైన మౌలిక వసతులు లేకపోవడం, క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం, నిర్వహణ లోపాలు వంటి అంశాలపై స్థానిక యువత, క్రీడా సంఘాలు పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో పలుమార్లు చర్చలు జరిపి స్టేడియంల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేసినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఆయన నిరంతర ఫాలోఅప్ ఫలితంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇండోర్ మరియు అవుట్‌డోర్ స్టేడియం అభివృద్ధి పనుల కోసం రూ.80 లక్షలకు పైగా నిధులను విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అర్షద్ ఖాన్ మాట్లాడుతూ, ఉప్పల్ నియోజకవర్గ యువతకు నాణ్యమైన క్రీడా వసతులు కల్పించాలనే లక్ష్యంతో పరమేశ్వర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం స్టేడియంలలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పనులు పూర్తయ్యాక క్రీడాకారులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొంటూ ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు సానుకూలంగా స్పందించడం అభినందనీయమన్నారు. పరమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రజల అభివృద్ధి, యువత భవిష్యత్తు, క్రీడాకారుల ప్రోత్సాహమే తమ లక్ష్యమని అర్షద్ ఖాన్ స్పష్టం చేశారు. స్థానికులు మాట్లాడుతూ, స్టేడియంల అభివృద్ధితో యువతకు క్రీడలపై మరింత ఆసక్తి పెరగడంతో పాటు జాతీయ స్థాయి క్రీడాకారులు తయారయ్యే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు.

# ఏసిబిఐకి చిక్కిన శామీర్ పేట్ తహశీల్దార్ సుచరిత

## 2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ శామీర్ పేట్ తహశీల్దార్ సుచరిత



**శామీర్ పేట్, మే 26( జనం సాక్షి )** ఓ రైతు నుండిభూమి నాలా కన్వర్షన్ కు 2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సంఘటన శామీర్ పేట్ మండల కార్యాలయంలో చోటు చేసు కుంది. శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. 30 ఎకరాల భూ కన్వర్షన్ వ్యవహారంలో రైతు కన్సల్టెంట్ నుంచి భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ సోదాలు జరిగినట్లు తెలిసింది. రంగారెడ్డి ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో చేపట్టిన ఈ తనిఖీల్లో శామీర్‌పేట మండలం ఆలియాబాద్ ప్రాంతంలో సుమారు 30 ఎకరాల భూమి కన్వర్షన్ కు సంబంధించి ఎకరానికి 1 లక్ష రూపాయల చొప్పున మొత్తం 30 లక్షల రూపాయలు డిమాండ్ చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ క్రమం లో విడుతల వారీగా ఒప్పద్దం మేరకు తహసీల్దార్ డ్రైవర్ ద్వారా 2 లక్షలు తీసుకుంటుండగా అధి కారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు కార్యాలయంలోని కీలక పత్రాలు, భూ అనుమతులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. ఈ కేసులో ఎమ్మార్వో సుచరితతో పాటు ఆర్డీఓ కీసర రాజేష్, పలువురు సిబ్బందిని విచారిస్తున్నట్లు డీఎస్పీ ఆనంద్ కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు. గతంలో కూడా ఇదే కార్యాలయంలో అవినీతి చోటుచేసుకుంది. 2024 లో అప్పటి ఎమ్మార్వో సత్యనారాయణ 2 లక్షల రూపాయలు లంచం కేసులో డ్రైవర్‌తో కలిసి ఏసీబీకి చిక్కారు. తాజాగా మరోసారి ఇదే కార్యా లయంలో ఏసీబీ దాడులు జరగడం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# రాష్ట్ర లైసెన్స్ సర్వేయర్‌లకు గౌరవ వేతనం ప్రకటించాలి

## లైసెన్స్ సర్వేయర్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి శేఖర్



**ముషీరాబాద్, మే 26 (జనం సాక్షి):** రాష్ట్ర లైసెన్స్ సర్వేయర్ లకు గౌరవ వేతనం ప్రకటించాలని లైసెన్స్ సర్వేయర్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి శేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర లైసెన్స్ సర్వేయర్ లు మహా ధర్నా చేపట్టారు ఈ ధర్నాకు రాష్ట్ర అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి శేఖర్ హాజరై మాట్లాడుతూ.. లైసెన్స్ సర్వేయర్ వ్యవస్థను ప్రారంభించి సంవత్సరం పూర్తయిందని, ఈ ఏడాదికాలంగా ఏ విధమైన అమలు జరిగింది ఎలాంటి ప్రాణాలికతో తీసుకువచ్చారు, ఎందుకు తీసుకువచ్చారు అనే విషయాలు ఇప్పటికి స్పష్టత లేదన్నారు. తద్వారా 6500 లైసెన్స్ సర్వేయర్ కుటుంబాలు పూర్తిగా ఆర్థికంగా దెబ్బతిన్నాయని గతంలో పలుమార్లు ఈ వ్యవస్థపై గైడ్‌లైన్స్ కోరాము. కానీ ఇప్పటివరకు సరైన మార్గదర్శకాలు ఇవ్వలేదు. కార్యాలయాల చుట్టూ తిరిగినా పని ఇవ్వడం లేదన్నారు. రెవెన్యూ వ్యవస్థ తెలంగాణలో అత్యంత కీలకమైనది. కానీ దానిని పట్టించుకోకుండా ఈ విధంగా వ్యవహరించడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరిస్తామని లైసెన్స్ వ్యవస్థ తీసుకువచ్చారు. కానీ వాస్తవానికి దీనివల్ల లాభపడింది కొందరు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వ్యవస్థలోని కొందరు మాత్రమే. మిగతా వారందరికీ ఉపాధి లేదు, ఆదాయం లేదు. ఈ వ్యవస్థ ద్వారా ఒక్క రూపాయి కూడా మా చేతికి రాలేదు. పని కూడా కల్పించలేదు. తెలంగాణలో కోట్లాది ప్రజలకు ఉపయోగపడే వ్యవస్థను కేవలం 6500 మందితో పరిమితం చేశారు అని తెలిపారు. మేము ఆఫీసులకు వెళ్లి అడిగితే లోపలికి కూడా అనుమతించని పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు గౌరవ వేతనం ప్రకటించాలి. స్థిరమైన పని ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. హెల్త్ కార్డులు ఇవ్వాలి. లైసెన్స్ వ్యవస్థను ప్రభుత్వ పరిధిలోకి తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. ఎకరం భూమి కొలిస్తే కేవలం 50 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని . 50 రూపాయలతో కుటుంబం నడవదు. కనీసం 600 మందికి నెలకు 30 వేల జీతం ప్రకటిస్తే, మేము ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. మా జీవితాలు నిలదొక్కుకోవాలంటే ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రంగు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో నీటి ఎద్దడి

## కలెక్టర్‌కు బిఆర్ఎస్ నేతల వినతి



**తాండూరు మే 26(జనంసాక్షి)** పట్టణంలోని 36 వార్డుల్లో తీవ్రంగా నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ బృందంలో తాండూర్ మున్సిపల్ కౌన్సిలర్లు ఇర్షాద్, అనిల్, యోగితో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్, ఏజాజ్ పాల్గొన్నారు. తాండూర్ పట్టణంలో తాగునీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. సమస్య పరిష్కారంలో భాగంగా ప్రతి వార్డుకు మూడు చొప్పున కొత్త బోర్లు మంజూరు చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, నీటి ఎద్దడి సమస్యపై త్వరలోనే తగిన చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్

## రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా మారగోని యాదయ్య ఎన్నిక



**హయత్ నగర్, మే 26 (జనం సాక్షి)** రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు అండగా ఉంటారని నూతనంగా ఎన్నికైన తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మారగోని యాదయ్య అన్నారు. ఏజెంట్ల సహాయ సహకారం లేకుండా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి సాధించలేదని, కస్టమర్లు ప్లాట్లు కొనే దగ్గర నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు సేవలు అందించడంలో ఏజెంట్లు ముందుంటారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేస్తున్నాయని, కానీ ఈ రంగం నుండే కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలకు 22 శాతం ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగాన్ని బలోపేతం చేస్తానని, రియల్ ఎస్టేట్ లు సభ్యత్వం తీసుకొని, అసోసియేషన్ ని బలోపేతం చేయాలని చెప్పారు. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ఎక్కడ ఇబ్బందులు గురి కావద్దని, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కమిషన్ ఎగ్గొట్టిన వారి భరతం పడతామని రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు సమాన న్యాయం జరిగే విధంగా తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ముందు వరుసలో ఉంటుందని తెలియజేశారు. జిల్లా లలో రియల్టర్లకు ఎలాంటి కష్టాలు వచ్చినా, వారికి కమిషన్ విషయంలో అన్యాయం జరిగిన, డబల్ రిజిస్ట్రేషన్ చేసిన పూర్తిగా రియల్టర్లకు అండగా ఉంటానని యాదగిరి అన్నారు. నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రియాల్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ఇబ్రహీంపట్నంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా కొండ్రు బాల్ రాజ్



**ఇబ్రహీంపట్నం, మే 26(జనం సాక్షి )** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో వరసిద్ధి వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీ అధ్యక్షులుగా కొండ్రు బాల్ రాజ్, గౌరవ అధ్యక్షులుగా సుదం మల్లేశం సాగర్, ఉపాధ్యక్షులుగా సూరం పల్లి ప్రభాకర్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి రఘు, సంయుక్త కార్యదర్శిగా మల్లెల దశరథ, మరియు కోశాధికారిగా ఖానపురం శ్రీనివాస్ సాగర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొండ్రు బాల్ రాజ్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఎదురైనా నూతన కమిటీ ఎల్లప్పుడూ ముందుండి పరిష్కరిస్తుందని, కార్మికులకు పూర్తి అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు ప్రకాష్, నర్సింగ్ రావ్, అశోక్ సాగర్, సురేష్ లతో పాటు, సలహాదారులుగా వ్యవహరించిన రాములు, సత్తయ్య, గోవర్ధన్, రమేష్, సాంబయ్య, నాగరాజు, ఖాసీం, శంకరయ్య, కృష్ణ, శేఖర్ సాగర్, మహేష్, ఖరీం, నల్ల రాములు, పి.రాములు, రవి మేస్త్రీలు మరియు కార్మిక సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తులసి రమణాచార్యులకు ఘన సన్మానం




**మల్కాజిగిరి మే 26 (జనంసాక్షి)** దర్శనం వార్త మాసపత్రిక, అవధాన విద్యా వికాస పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ అవధాన పద్య శిక్షణ శిబిర సమాపనోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఏకదిన సంపూర్ణ శతావధానంలో శతావధాన తిలక బ్రహ్మశ్రీ ఉప్పలధడియం భరత శర్మ ఏకధాటిగా అవధానాన్ని పూర్తి చేసి ప్రశంసలు అందుకున్నారు. ఈ శతావధానంలో మల్కాజిగిరి కి చెందిన ప్రముఖ కవి, రచయిత, అర్చకులు డా. తులసి వెంకట రమణాచార్యులు పృచ్ఛకుడిగా పాల్గొని, వర్ణన ఆవృతంలో అడిగిన చక్కటి ప్రశ్నలతో అవధానితో పాటు సదస్యుల ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. దీనదయాళ్‌నగర్‌లోని సెయింట్ మార్క్స్ స్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి అవధాన విద్యా వికాస పరిషత్ వ్యవస్థాపకులు మరుమాముల దత్తాత్రేయ శర్మ, దర్శనం ప్రధాన సంపాదకులు మరుమాముల వెంకటరమణ నేతృత్వం వహించారు. కార్యక్రమంలో ప్రముఖ కవయిత్రి మూర్తి శ్రీదేవి, కవులు శిఖా గణేష్, భోగయ్యగారి చంద్రశేఖర్ శర్మ, పరిమి సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ



**అబ్దుల్లాపూర్‌మెట్, మే 26(జనం సాక్షి ):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా అనాజ్ పూర్ గ్రామంలో కార్యక్రమం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాచపాక నవనీత మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని బాల్య వివాహాల నిర్మూలన కిశోర బాలికల పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు, పిల్లల ఆరోగ్యం బాగుండాలంటే పోషక విలువలతో కూడినటువంటి ఆహారాన్ని అందించాలని తల్లులకు పలు సూచనలు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వార్డు సభ్యులు, నాతి స్వప్న శ్రీనివాస్, ఎలకలపల్లి సింధు మహేష్, పంచాయతీ కార్యదర్శి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సువర్ణ, మహిళా సంఘం అధ్యక్షురాలు, వివో, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను ఆలవర్చుకోవాలి

### మున్సిపల్ చైర్పర్సన్ నిరజబాల్ రెడ్డి



**తాండూరు మే 26 (జనంసాక్షి)** తాండూరు పట్టణం సాయిపూర్‌లోని వరసిద్ధి వినాయక దేవాలయ వార్షికోత్సవ వేడుకలు వైభవోపేతంగాజరుగుతున్నాయి. మంగళవార ం దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయంలో జరిగిన ప్రత్యేక హోమం కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చరణలతో చైర్ పర్సన్ దంపతులు హోమం, పూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. పూజల అనంతరం దేవాలయ కమిటి సభ్యులు చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి, పట్లోళ్ల బాల్ రెడ్డి దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఏకైక వరసిద్ధి వినాయక దేవాలయం వార్షికోత్సవం ఘనంగా జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని, అందులోనే మానసిక ప్రశాంతత దక్కుతుందని అన్నారు. దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని అన్నారు. మరోవైపు దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తుల రాక, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు, భక్తులు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులతో ట్రాఫిక్ తిప్పలు

- నివాస కాలనీల్లోకి మళ్లుతున్న వాహనాలు గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లతో ప్రజల అవస్థలు
- హబ్సిగూడ - నాచారం ఐటి కారిడార్‌పైనా పెరిగిన ఒత్తిడి



**ఉప్పల్, మే 26 (జనం సాక్షి):** ఉప్పల్ -- నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు అమలు చేస్తున్న డైవర్షన్లు స్థానిక కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌ను తగ్గించేందుకు వాహనాలను అంతర్గత కాలనీ రోడ్ల వైపు మళ్లించడం వల్ల ఇప్పుడు ప్రశాంతంగా ఉండే నివాస ప్రాంతాలు భారీ ట్రాఫిక్ రద్దీతో నిండిపోతున్నాయి. ప్రస్తుతం ఉప్పల్ ఎక్స్ రోడ్స్ పరిసరాలతో పాటు చిలకనగర్ ప్రాంతంలోని బీరప్పగడ్డ లైన్, సర్వే ఆఫ్ ఇండియా రోడ్, లక్ష్మారెడ్డి కాలనీ, పాత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం లేన్, నల్లచెరువు రోడ్ల గుండా సుమారు 50 నుంచి 60 శాతం వరకు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల కాలనీల్లో రోజు మొత్తం వాహనాల రద్దీ కొనసాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, గతంలో ఉప్పల్ నుంచి బోడుప్పల్ చేరేందుకు ఐదు నిమిషాల సమయం మాత్రమే పట్టేదని, ప్రస్తుతం కాలనీ రోడ్ల గుండా ప్రయాణించాల్సి రావడంతో 15 నుంచి 20 నిమిషాల కంటే ఎక్కువ సమయం పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. ఉదయం 6 గంటల నుంచే తార్నాక, నాగోల్ వైపు వెళ్లే అంతర్గత రహదారులపై భారీగా వాహనాలు నిలిచిపోతుండటంతో ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు కొంతమంది వాహనదారులు ట్రాఫిక్ నుంచి బయటపడేందుకు రాంగ్ రూట్‌లో ప్రయాణించడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మారుస్తోంది. చిన్న చిన్న కాలనీ వీధుల్లో కూడా కార్లు, ఆటోలు, భారీ వాహనాలు వెళ్లడం వల్ల పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. పిల్లలు, వృద్ధులు రోడ్లు దాటేందుకు కూడా ఇబ్బంది పడుతున్నట్లు కాలనీవాసులు చెబుతున్నారు. ఇక ఉప్పల్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జాప్యం అధికంగా ఉండటంతో చాలా మంది వాహనదారులు గూగుల్ మ్యాప్స్ సూచనల ఆధారంగా హబ్సిగూడ - నాచారం - ఎన్‌ఎఫ్‌సి మార్గాన్ని ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు. దీనివల్ల హబ్సిగూడ, నాచారం పరిసర ప్రాంతాల్లోని అంతర్గత రోడ్లపై కూడా వాహనాల ఒత్తిడి విపరీతంగా పెరిగింది. స్థానిక వ్యాపారులు మాట్లాడుతూ, నిరంతర ట్రాఫిక్ రద్దీ కారణంగా దుకాణాల వద్దకు కస్టమర్లు రావడం తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్కింగ్ సమస్యలు అధికమవడంతో వ్యాపారాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని చెబుతున్నారు. కాలనీవాసులు మరియు వాహనదారులు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేయాలని, ముఖ్యంగా నివాస ప్రాంతాల్లో భారీ వాహనాల ప్రవేశాన్ని నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తయ్యే వరకు ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కేటీఆర్ గులాబీ అద్దాలు తీసి చూడాలి: కాంగ్రెస్ నేత జెన్న రాజు సవాల్

### ఇందిరమ్మ ఇళ్లపై అబద్ధపు ప్రచారం చేయొద్దు, మా బస్తీకి వస్తే అసలు పరిస్థితి తెలుస్తుందంటూ హెచ్చరిక



**బోడుప్పల్-జనంసాక్షి** ప్రతి పేదవాడి స్వంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రజా పాలన సర్కార్ కట్టుబడి ఉండగా, ఆ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అబద్ధపు ప్రచారం చేస్తూ ఉన్నారని కాంగ్రెస్ నేత జెన్న రాజు ఆరోపించారు. మంగళవారం బోడుప్పల్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదల స్వంతింటి కలను నెరవేర్చే ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గానికి తొలి విడతగా మూడు వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరుస చేసినట్టు జెన్న రాజు తెలిపారు. ఇప్పటికే అనేక ఇండ్లు పూర్తయి, లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసుకుని సంతోషంగా నివాసం ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ కేటీఆర్ నిజాన్ని ఒప్పుకోలేక అబద్ధాల ప్రచారానికి దిగుతున్నారని జెన్న రాజు విమర్శించారు. "నీకు ఇందిరమ్మ ఇండ్లు ఎక్కడ ఉన్నాయో అనుమానం ఉంటే ఒకసారి బోడుప్పల్ సర్కిల్‌కి రా, మా దేవేందర్ నగర్‌లో నిర్మించుకున్న, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను దగ్గరుండి చూపిస్తాం" అంటూ ఆయన సవాల్ విసిరారు. అధికారాన్ని కోల్పోయిన నిరాశలో కేటీఆర్ నోటికి ఏది వచ్చినదో అదే మాట్లాడుతుండటం వల్ల తన రాజకీయ విలువను తానే కోల్పోతున్నాడని జెన్న రాజు ఎద్దేవా చేశారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నేతగా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడంలో తప్పు లేదని, అయితే పదే పదే అబద్ధాలను నిజాలుగా చూపించి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తే మరోసారి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## మోమిన్ పేట మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో హమాలి అధిక 70రూపాయలు రైతుల నుంచి వసూలు ఆపాలి



**మోమిన్ పేట మే 26 (జనం సాక్షి)** తరుగు 2కేజీలుఆపాలి గోనె సంచులు, సుథీలు ప్రభుత్వం ఇవ్వడం లేదు ఇవ్వాలి వాటర్ సౌకర్యం కల్పించాలి వికారాబాద్ జిల్లాలో హమాలి 35నుంచి 70రూపాయాలులి, తరుగు కింటలుకు1ఎస్ట్ర నుండి 3కేజీల తీస్తున్నారులి ఆపాలి హమాలి డబ్బులు ప్రభుత్వమే ఇవ్వాలి . మోమిన్ పేట్ మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ బృందం పర్యటించినా ఈ సందర్భంగా మాట్లాడుతూ మోమిన్ పేట్ పేట్ మండల కేంద్రంలోనీ మక్క జొన్న కొనుగోలు కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ సిపిఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ లు రైతులతో, ఆ కేంద్ర యాజమాన్యంతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలకు రైతులు వద్దనుండి హమాలి ఖర్చులు 70రూపాయలు వసూలు చేస్తున్నారు. తరుగు 2కేజీలు తరుగు తీస్తున్నారు. వాటర్ సౌకర్యం కల్పించాలి. అకాల వర్షాలకు రైతులు భయబ్రాంతులకు గురవుతున్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన తమ పొలాల నుండి తీసుకొచ్చినా మక్కా జొన్నలు వారి ధన్యం ఆటో, ట్రాక్టర్లు లో అకాల వర్షాలకు తడిసి ముద్దవ్వకుండా కొనుగోలు కేంద్రంలకు తెస్తున్నారు. మార్కెట్లో కేంద్రాల్లో మాత్రం ఎంత అమలు తీస్తే అంత, ఎంత తరుగు తీస్తే అంత వచ్చిన కాడికి సాలులే అంటూ తమ దుఃఖాన్ని దిగమింపుకుంటూ ధాన్యాన్ని అమ్ముతున్న రైతులు. అదే అదును చూసుకొని కొనుగోలు కేంద్రాలలో తరుగు, హమాలి ఖర్చులు ఎక్కువ వసూలు చేస్తున్నారు రైతులు కష్టపడి ఒక ఎకరానికి 35 నుంచి 40 కింటాలు మొక్కలు పండిస్తూఉంటే మార్కెట్ యార్డులో మాత్రం ఒక ఎకరాకు 25 కింటలు మాత్రమే కొనుగోలు తీసుకుంటామని నిబంధన పెట్టడం కరెక్ట్ కాదు. ఎకరాకి 35 కింటలు కొనుగోలు చేయాలి ప్రతి క్వింటాలకు బోనసు ఇవ్వాలి. తరుగు పేరుతో హమాలీ పేరుతో రైతుల వద్ద నుండి వసూలు చేయడం కరెక్ట్ కాదు. అమలి ఖర్చులు ప్రభుత్వం భరించాలి. జిల్లా కలెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఆయా ఎమ్మెల్యేలు ఆ కొనుగోలు కేంద్రాలు సందర్శించి రైతులకు జరుగుతున్న మోసాలు తేసుకోవాలని రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చూడాలని తెలంగాణ రైతు సంఘం తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల పర్యటన కార్యక్రమం సిపిఎం జిల్లా నాయకులు సత్యనారాయణ రైతు సంఘం జిల్లా నాయకులు ఉప్పర నరసింహులు రైతులు నరసింహారెడ్డి వెంకటరెడ్డి మోహన్ గోపాల్ లక్ష్మణ్ అనంతయ్య రాజు సురేందర్ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కష్టం కార్మికులది - ఫలితం మరొకరిది...

- రిటైరైన కార్మికులకు వేతన సవరణ బకాయిలు వెంటనే చెల్లించాలి.
- 5 సంవత్సరాల వేతన బకాయిల గురించి ఆ ఉత్తర్వులలో లేకపోవడం అన్యాయం.
- టిజీఎస్ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాబు.

**ముషీరాబాద్, మే 26 (జనం సాక్షి):** ఆర్టీసీ యాజమాన్యం ఇచ్చిన వేతన సవరణ 2021 ఉత్తర్వుల వల్ల కార్మికవర్గానికి అన్యాయం జరిగిందనీ టిజీఎస్ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.బాబు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2021 వేతన సవరణకు సంబంధించి 5 సంవత్సరాల వేతన బకాయిల గురించి ఆ ఉత్తర్వులలో లేకపోవడం కార్మికవర్గానికి అన్యాయం జరిగినట్లుగా భావిస్తున్నామన్నారు. 2021 నుండి రిటైరైన ఉద్యోగుల బకాయిల ఊసే యాజమాన్యం ఎత్తలేదని ఆయన విమర్శించారు. కార్మికులకు రావలసిన స్పెషల్ గ్రేడ్స్ దశాబ్దాల కాలంగా మార్పు లేకుండా 12 సంవత్సరాలు, 20 సంవత్సరాలుగానే ఉన్నాయన్నారు. కనీసం ఈ వేతన సవరణలో అయినా ఈ స్పెషల్ గ్రేడ్స్ మారుతాయని భావించామనీ, అలా మారకపోగా అధికారులకు రావలసిన కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ గా మారి అధికారులకు లాభం చేకూర్చిందని నిప్పులు చెరిగారు. సూపర్ వైజర్లు, ఆఫీసర్లకు గత 2 దశాబ్దాలుగా గ్రేడ్ పే ఉన్నదని, ఆ గ్రేడ్ పే ను 2021 వేతన సవరణలో బేసిక్ పే లో మెర్జ్ చేశారని దండెత్తారు. ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం కాబోతోందని, విలీనం జరిగిన తరువాత ఈ గ్రేడ్ పే ని ఎలాగైనా తీసివేస్తారని ముందుగానే జాగ్రత్త పడి దాన్ని బేసిక్ పే లో మెర్జ్ చేసుకోవడాన్ని చాలా తీవ్రంగా భావిస్తున్నామన్నారు. ఎపిఎస్ ఆర్టీసిలో ఆర్టీసి ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం అయిన తరువాత ఈ గ్రేడ్ పే ను బేసిక్ పే లో మెర్జ్ చేయకుండా పూర్తిగా తీసివేశారని ఆయన గుర్తు చేశారు. గత 2 దశాబ్దాలుగా టైపిస్ట్ ల స్పెషల్ పే ను వారి బేసిక్ పే లో మెర్జ్ చేయాలని యూనియన్లు డిమాండ్ చేసినా, ఇంతవరకు మెర్జ్ చేయని యాజమాన్యం గ్రేడ్ పే ను బేసిక్ పే లో మెర్జ్ చేయటం అన్యాయం అన్నారు. 2013 అలవెన్సులే 2021 లో కొనసాగుతాయని ఉత్తర్వులు ఇవ్వడంలో అర్థం లేదన్నారు. ఆర్టీసి యాజమాన్యంతో జాయింట్ యాక్షన్ కమిటీ జరిపిన చర్చల్లో 80 శాతం అలవెన్సులు పెంచుతామన్న యాజమాన్యం ఆ విషయాన్ని ఈ సర్క్యులర్ లో ఎందుకు చెప్పలేదని ఆయన ప్రశ్నించారు. ప్రతి 4 సంవత్సరాలకు ఆర్టీసిలో వేతన సవరణ జరుగుతుంది. కాని ఇంక్రిమెంట్ల స్పాన్ మాత్రం 6 సంవత్సరాలు పెట్టడం కార్మికులకు అన్యాయం చేయటమే అన్నారు. సి.సి.ఎ కూడా పెరగలేదని, పాత పద్ధతినే కొనసాగిస్తూ ఆదేశాలు ఇవ్వటం సరియైనది కాదన్నారు. కష్టపడి కార్మికులు సమ్మె చేశారని, ఆ సమ్మెను భగ్నం చేయటానికి అధికారులు, సూపర్ వైజర్లు విశ్వ ప్రయత్నం చేశారని, చివరకు కార్మికులకి జరగని లబ్ధి సూపర్ వైజర్లు, అధికారులకు చేకూరటాన్ని ఆయన తప్పు పట్టారు. కార్మికులకు ఉన్న ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ ను తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన యాజమాన్యం, సూపర్ వైజర్లు, అధికారుల గ్రేడ్ పే ను వారి బేసిక్ పేలో కలుపుకోవడం చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరటం లాంటిదన్నారు. 2017 వేతన సవరణలో అలవెన్సులు చేయకుండా యాజమాన్యం కార్మిక ద్రోహం చేసిందన్నారు. ఇచ్చిన ఉత్తర్వులను సవరణ చేస్తూ కెరియర్ అడ్వాన్స్ మెంట్ స్కీం, డ్రైవర్ కండక్టర్లతో పాటు ఇతర ఉద్యోగులకు కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టైపిస్టుల స్పెషల్ పే ను కూడా గ్రేడ్ పే లాగా బేసిక్ పే లో కలపాలని ఆయన డిమాండ్ చేశారు. 80 శాతం అలవెన్సులు పెంచుతూ వెంటనే సర్క్యులర్ విడుదల చేయాలన్నారు. 2021 వేతన సవరణలో కార్మికులకు రావలసిన ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, 2017 లో రిటైరైన కార్మికులకు మరియు 2021 లో రిటైరైన కార్మికులకు వేతన సవరణ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం, మే 26(జనం సాక్షి )** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో మంగళవారం ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాచం సత్యనారాయణ, టీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె వినయ్ కుమార్, ఉద్యమ రాష్ట్ర నాయకులు డబ్బికారి శ్రీనివాస్, బర్ల జగదీశ్వర్ యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ చైర్మన్ బండి మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ సమావేశంలో కో-కన్వీనర్లు మడుపు వేణుగోపాలరావు, సూరమోని సత్యనారాయణ, ఆముదాల యాదగిరి, పసునూరి వినోద్ గుప్తా, తాళ్ల వెంకటేష్ గౌడ్, మంత్రి నరసింహ, హనుమండ్ల కిష్టయ్య, హనుమండ్ల సత్యనారాయణ, కొంద్రు రఘుపతి, బచ్చు శ్రీనివాస్ గుప్తా, రఘుపతి ఆరుట్ల, లాలా గారి జంగయ్య తదితరులు పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో టీజీ ఆర్టీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, చెరుకూరి నరసింహ, సూరంపల్లి కాళిదాస్ సాగర్, జర్నలిస్టు నాయకులు, చీమల రామకృష్ణ యాదవ్, అచ్చన్న శంకర్, స్థానిక సర్పంచులు శ్రీశైలం, దూసరి రమేష్, ముదిగొండ అజయ్, ముదిగొండ రవిలతో పాటు మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉద్యోగ, వైద్య విభాగాల నుంచి డాక్టర్ జేఏసీ నాయకులు అశోక్, ఉద్యోగ జేఏసీ నాయకులు మహ్మద్ గౌస్, ఆదిల్, జక్క సంపత్, బసపురం శేషగిరి తదితరులు హాజరై సంఘీభావం ప్రకటించారు. తెలంగాణ సాధన కోసం నాడు కలిసి నడిచిన ఉద్యమకారులందరూ నేడు ఒకే వేదికపైకి రావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళ కమిషన్ సభ్యురాలును కలిసిన రజక సంఘం నాయకులు



చేవెళ్ల, మే 26 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలుగా ఇటీవల భాధ్యతలు తీసుకున్న చిట్యాల శ్వేతను చేవెళ్ల మండల రజక సంఘం నాయకులు పాలకుర్తిలో కమిషన్ సభ్యురాలు శ్వేత నివాసంలో మార్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారీ చాకలి ఐలమ్మ వరసురాలు చిట్యాల శ్వేత ఇటీవల రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు భాధ్యతలు తీసుకున్న సం దర్భంగా ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపడం జరిగిందని రజక సంఘం జిల్లా సీనియర్ నాయకులు సిహెచ్. జం గయ్య, గుండాల శ్రీనివాస్ తెలిపారు. శ్వేత మున్ముందు మరెన్నో పదవులు చేపట్టి రాష్ట్ర ప్రజలకు, రజక సంఘం అభివృద్ధికి తోడ్పటు అందించాలని కోరుడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల రజక సంఘం మాజీ అధ్యక్షుడు చెన్నయెల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పాండు, న్యాలట మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఐటీసీ క్యాండిమ్యాన్ సాఫ్ట్ చ్యూస్ టీవీసీ విడుదల

**ఖైరతాబాద్, మే 26 (జనం సాక్షి) :** క్యాండిమ్యాన్ ఫ్రూటీ ఫన్ సాఫ్ట్ చ్యూస్ కొరకు ఐటిసి క్యాండి మ్యాన్ ఒక కొత్త ప్రచార చిత్రాన్ని(టీవీసీ) విడుదల చేసి తన ప్రతిష్ఠాత్మకమైన 'కుచ్ భీ కరేగా ఫర్ క్యాం డీమ్యాన్' ప్రచారాన్ని తిరిగి తీసుకొచ్చినట్లు ఐటీసీ ఫుడ్స్ డివిజన్ హెడ్ సుభాష్ బలార్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఉల్క చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ రాకేష్ మీన న్ తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ ప్రకటనలో క్యాండిమ్యాన్ ఫ్రూటీ ఫన్ సాఫ్ట్ చ్యూస్ తీసుకెళ్తు న్న ట్రక్‌ను 'టోల్ కీపర్స్' అడ్డుకోవడం, తర్వాత జరిగే సరదా, ఊహాత్మక మలుపులు ప్రధాన ఆకర్ష ణగా నిలుస్తాయని తెలిపారు. చ్యూయీ, జ్యూసీ, ఫ్రూటీ ఫన్ భావనతో ఈ ప్రచారాన్ని రూపొందించి నట్లు తెలిపారు. పిల్లలకు మరింత దగ్గరగా ఉండే లా కథను వినోదాత్మకంగా తీర్చిదిద్దామని చెప్పా రు. ఈ కొత్త ప్రచారంతో కన్ఫెక్షనరీ రంగంలో రుచి ఆధారిత మార్కెటింగ్ నుంచి అనుభవం, ఆధారిత ప్రచారాల వైపు మార్పును ముందుకు తీసుకెళ్తు న్నట్లు చెప్పారు.

## గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా మునవాత్ పాండు నాయక్



**మహేశ్వరం,మే26(జనంసాక్షి):** మహేశ్వరం మండలం కేబీతండాకు చెందిన మునవాత్ పాండు నాయక్ ను బీజేపీ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు రవి నియమించారు. ఈ సందర్భంగా గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి పాండు నాయక్ మాట్లాడుతూ... బీజేపీ పార్టీ ఆశయాలను,సిద్ధాంతాలను వ్యాప్తి చెందేలా కృషి చేస్తానన్నారు. ప్రతి గిరిజన గూడెం,తండాకు బీజేపీ జెండాను చేరవేసే విధంగా నిరంతరం పని చేస్తానన్నారు. తనపై నమ్మకంతో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి పదవి బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి,నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్యవివాహాలు జరిపిస్తే కేసులు నమోదు చేస్తాం

### చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ యాదగిరి



**చేవెళ్ల, మే 26 (జనంసాక్షి)** బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ యాదగిరి తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో బాల్యవివాహల నిర్మూలణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యవివాహల నిర్మూళన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామాల్లో, పట్టణల్లో ఎక్కడైన బాల్యవిహాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు సమాచారం అందించాలని సూచించారు. చిన్నవయస్సులో పెళ్లిలు జరిగితే ఆరోగ్య సమస్యలు వస్తాయని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాల్యవివాహలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అమ్మాయిలను భాగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కళ్యాణి, దేవర మనీషా రెడ్డి, సీడీపీవో తస్పిబా, పూజారి శ్రీపాదు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్‌పై జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో సమావేశం



**నిజాంపేట్ మే 26 (జనం సాక్షి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జోనల్ కమిషనర్ ( ఈఆర్వో) ఆధ్వర్యంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్ )పై మంగళవారం ఆల్ పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా రాబోయే ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ తో పాటు అవగాహన, అలాగే క్షేత్రస్థాయిలో బి.ఎల్ ఓ బి.ఎల్.ఏలు ఏ విధంగా సమన్వయంతో పని చేయాలనే విధానంపై ఈ సమీక్షా సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు సవరణల ప్రక్రియను పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేయడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై జోనల్ కమిషనర్ పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరఫున కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు మొహమ్మద్ జాకీర్, బేక్ శీను, బైరి ప్రశాంత్, శివ కుమార్ పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో మరో మారు హైడ్రా

## ఈదులకుంట చెరువును కాపాడిన వైనం

- కబ్జా రాయుళ్ల పన్నాగాలకు అడ్డుకట్ట
- 6.05 ఎకరాల చెరువు 5.16 ఎకరాల ప్రభుత్వ భూమి
- మొత్తం 11.21 ఎకరాలు రక్షణ
- 1800 కోట్ల విలువైన భూములు కాపాడిన హైడ్రా







**శేరిలింగంపల్లి, మే 26 (జనంసాక్షి):** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలో హైడ్రా మంగళవారం మరో మారు అడుగు పెట్టింది. కబ్జాలు, ఆక్రమణలు, అక్రమాలు విచ్చలవిడిగా సాగుతున్న శేరిలింగంపల్లికి హైడ్రా రాకపోకలు అనేకమంది అక్రమార్కులను సమాజానికి పరిచయం చేస్తూ వేల కోట్ల రూపాయల భూములను పరిరక్షిస్తుండడంతో సామాజికవేత్తలకు, సామాన్యులకు హైడ్రా ఎప్పుడెప్పుడు శేర్లింగంపల్లిలో అడుగుపెడుతుందా... ఎవరి అక్రమాలను వెలికి తీసి సమాజంలో నిందితుడిగా నిలబెడుతుందా అనే ఆదర్శ నేడు శేరిలింగంపల్లి ప్రజలలో నెలకొని ఉందంటే అతిశయోక్తి కాదు! ఈ క్రమంలో మాదాపూర్ పరిధి ఐటి కారిడార్‌లోని మాధాపూర్‌లో చెరువును దిగబింగడానికి కొంతమంది దళారులు, కబ్జారాయుళ్లు గత కొంతకాలంగా చేస్తున్న ముమ్మర ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుంది. ఇందులో భాగంగానే రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ రెవెన్యూ విలేజ్ పరిధి సర్వే నెంబరు 7లో ఉన్న 6.05 ఎకరాల ఈదులకుంట చెరువును కబ్జాల చెరనుంచి మంగళవారం విడిపించింది. శిల్పారామం ఎదురుగా ఉన్న తుమ్మిడికుంట నిండితే గొలుసు కట్టు చెరువులు కావున వరద కాలువద్వారా ఈదులకుంటకు గతంలో అదనపు నీరు చేరేది. ఆ కాలువను డైవర్ట్ చేయడంద్వారా కొంతమంది కబ్జా రాయుళ్లు ఈదులకుంటకు వరద నీరు చేరకుండా చేశారు. చెరువు రూపురేఖలు మార్చేసి.. హద్దులు చెరిపేసి...ఇక భవన నిర్మాణాలే ఆలస్యం అనుకున్న తరుణంలో స్థానికులు హైడ్రాను ఆశ్రయించడం గమనార్హం. తుమ్మిడికుంట - ఈదులకుంట- సున్నం చెరువులుగా గొలుసుకట్టుగా ఉన్న వాటిలో ఈదుల కుంట మాయమౌతోందని పూర్తి అధికారాలతో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కూడా కేసు నమోదయ్యింది. ఈ తరుణంలో స్థానికుల ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రాకు అక్కడ చెరువు ఆనవాళ్లు కనిపించాయి. గ్రామ, రెవెన్యూ రికార్డుల మేరకు 6.05 ఎకరాల చెరువున్నట్టు నిర్ధారించుకుంది. ఇదే విషయాన్ని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ శాటిలైట్ చిత్రాలు కూడా నిర్ధారించాయి. దీంతో ఈ ప్రాంతానికి విచ్చేసిన హైడ్రా అధికారులు చెరువు హద్దులు నిర్ధారించి అంతటితో ఆగకుండా ఏకంగా ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయడం విశేషం. ఈదులకుంటకు తోడు ఆ పక్కనే సర్వే నంబరు 11/37లో ఉన్న 5.16 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా కాపాడింది. తద్వారా మొత్తం 11.21 ఎకరాల భూమిని కాపాడినట్టు అయ్యింది. ఇలా మొత్తం కేవలం మాధాపూర్‌లోనే దాదాపు 1800 కోట్ల రూపాయల విలువైన భూమిని హైడ్రా అధికారులు కాపాడడం జరిగింది. ఈ భూమి చుట్టూ హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ఓవర్‌ల్యాపింగ్ పేరిట దళారులు కొట్టేయడానికి ప్రయత్నించడంలో ఆంతర్యం రెండు మండలాల సరిహద్దుల్లో ఉండడం. దీంతో ఈదులకుంటతోపాటు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి వరంగా మారింది.

కూకట్‌పల్లి మండలం, కూకట్‌పల్లి గ్రామంలో సదరు చెరువు లేందంటూ కబ్జాదారులు బుకాయించడం జరిగింది. కూకట్‌పల్లి మండలం పరిధిలోకి వచ్చే సర్వే నంబరు 1003 నుంచి 1006 వరకూ ఉన్న భూమిని చూపించి 14 అంతస్తుల భవన నిర్మాణానికి సదరు సంస్థ 2022లో అనుమతులు తీసుకుంది. తప్పుడు పత్రాలతో ఇరిగేషన్ అనుమతులు కూడా యిదే ఏడాది సదరు నిర్మాణ సంస్థ తీసుకుంది. అయితే నిర్మాణాలు మాత్రం 6.05 ఎకరాల ఈదులకుంటలో చేపడుతున్నారు. ఈ మేరకు సెల్లార్ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఇదే విషయమై స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించడంద్వారా 6.05 ఎకరాల చెరువు స్థలంతో పాటు 5.16 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్టు గుర్తించారు. ఈ మేరకు మంగళవారం మొత్తం 11.21 ఎకరాల భూమిని కాపాడుతూ ఫెన్సింగ్ వేశారు.












## మూడు చింతలపల్లిలో రైతులకు పచ్చిరొట్టె విత్తనాల పంపిణీ

**శామీర్ పేట, మే (జనం సాక్షి) :** పచ్చి రొట్టె విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. మంగళవారం మూడు చింతలపల్లి మున్సిపల్ లో సబ్సిడీ పై రైతులకు పచ్చి రొట్టె విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ.. జనము, జీలుగా పచ్చి రొట్టె సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ విత్తనాలను 50 శాతం సబ్సిడీపై పొంది తమ పొలాలను సారవంతంగా చేసుకోవా లని చెప్పారు. జనము విత్తనాలు 40 కేజీల బస్తా 3110 రూపాయలు, జీలుగా విత్తనాలు 30 కేజీల బస్తా 2452 రూపాయలతో అందుబాటులో ఉన్నా యన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శామీర్ పేట మండలంలోని రైతులకు సైతం పచ్చి రొట్టె విత్తనాలు అందు బాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట రైతు సేవ సహకార సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, వ్యవసాయ అధికారి ప్రవీణ, విస్తరణ అధికారి సురేష్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వద్దు చదువె ముద్దు,

### కాశిరెడ్డిగూడ గ్రామా సర్పంచ్ లింగం గౌడ్



**ఫరూఖ్ నగర్ జనంసాక్షి :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం కాశిరెడ్డిగూడ అంగన్వాడి కేంద్రంలో బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్ రజిత హేమలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రామలింగం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులను బాల్య వివాహాలపై చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలని ఉన్నత విద్యావైపు పయనించేలా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని గ్రామా సర్పంచ్ లింగం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా పెద్దలు, యువకులు పిల్లలు పాల్గొన్నారు.

# ఏసీపీ శంకర్ రాజు

## బర్త్ డే సందర్భంగా హెల్మెట్ల పంపిణీ..

**సికింద్రాబాద్(జనం సాక్షి):** తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసిపి జి.శంకర్ రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి శంకర్ రాజు మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని



ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారు లు హెల్మెట్ ధరించక పోవడం వల్ల ప్రమాదాల్లో తీవ్ర గాయాల పాలవుతూ ప్రాణ నష్టాలు సంభ విస్తున్నాయని అన్నారు. ప్రమాదాల సమయంలో తలకు గాయాలు కాకుండా రక్షించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. అయినప్పటికీ చాలామంది యువత హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం వంటి కారణాలతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసులు తరచూ ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు చేస్తున్నా కొందరిలో నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించడం, అతివేగాన్ని నివారించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించ వచ్చని అన్నారు. యువతలో కొంత వరకైనా మార్పు తీసుకురావాలని ,హెల్మెట్ ధరించడం తప్పని సరిగా అలవాటు చేయాలనే ఉద్దేశ్యంతో తన పుట్టిన రోజు సందర్భంగా ఉచితంగా హెల్మెట్ల పంపిణీ చేసినట్లు ఏసిపి శంకర్ రాజు తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయనకు పలువురు పోలీసులు, జర్నలిస్టులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నర్సింగ్ విద్యార్థిని అదృశ్యం..

**సికింద్రాబాద్(జనం సాక్షి):** గాంధీ కాలేజీలో చదుతున్న నర్సింగ్ విద్యార్థిని కనిపించకుండా పోయిన సంఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చిలకలగూడ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన బి.నందిని (17) అనే యువతి గాంధీ హాస్పిటల్ లో నర్సింగ్ విద్యను అభ్యసిస్తోంది. కాగా ఇటీవల కుటుంబ సభ్యులు ఆమెకు పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారు. ఇదే క్రమంలో ఈ నెల 24వ తేదీన కుటుంబ సభ్యులు ఆమె వివాహానికి సంబంధించి చర్చలు జరిపినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం తనకు హాస్పిటల్‌లో పని ఉందని తనను ఆసుపత్రి వద్ద దిగబెట్టాలని తండ్రిని కోరింది . దీంతో నందినినీ ఈ నెల 25 తేదీ తెల్లవారుజామున సుమారు 3.30 గంటలకు ఆమెతండ్రి బి.నర్సింహులు గాంధీ హాస్పిటల్ వద్ద దింపారు. అప్పటి నుంచి ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. నందిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గల్లంతైన బాలికకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని ఇన్స్పెక్టర్ రామకృష్ణ కోరారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసి చైర్మెన్

**ధారూర్ మే 26(జనంసాక్షి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో మంగళవారం హరిదాసుపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి.పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి. గ్రామ సర్పంచ్ కోలి వెంకటేశ్వర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ... రైతులు ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు తమ వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు అమ్ముకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపా సర్పంచ్ మాదరి సంగీత యాదప్ప.వికారాబాద్ నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి లాల్ అహ్మద్.మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడుపల్లి రాము యాదవ్. గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్. ఏ ఈఓ హరిప్రసాద్.మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బస్వారాజు.వార్డు మెంబర్లు శ్రీశైలం. బేగరి రవీందర్.మాజీ వార్డ్ మెంబర్ రమేష్. సీనియర్ నాయకులు మల్లరెడ్డి. వెంకటేశం. సత్యనారాయణ. శ్రీనివాస్. చంద్రప్. ఏల్లప్ప. అఖిల్. శ్రీశైలం. రైతులు పాల్గొన్నారు.